

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 352 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 23, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

ఓరుగల్లు సభలో.. గర్జించిన కేటీఆర్!



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఊపందుకుంటున్న బీఆర్ఎస్

● ప్రజా చైతన్య సభతో వరంగల్ చరిత్రను వివరించిన కేటీఆర్ ● కాంగ్రెస్ పార్టీ ఖాళీ కాబోతుందంటూ జోష్యం చెప్పాడు.. ● ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్న కాంగ్రెస్ పార్టీ.. ● ప్రజా పాలనలో పర్సంటేజ్ లకే పెద్ద పీట వేస్తున్నారు అంటూ విమర్శించారు ● 10 ఏళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని సభ స్క్రీన్లై చూపించిన కేటీఆర్ ● కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అడ్డగోలు హామీలు నెరవేరవు ● మూడేళ్లు గడిచిన తెలంగాణ ప్రజలు ముష్ట తిప్పల పడుతున్నారు ● కరెంటు కోతలు నీళ్ల కష్టాలు రైతుల ఆక్రందనలు పెరిగిపోతున్నాయి ● దేవాలయ భూముల కబ్జాలకు అండగా నిలిచిన సురేఖ మంత్రి పదవి పోగొట్టుకున్నారు ● వరంగల్ తో తెలంగాణ రాష్ట్రానికి విడదీయలేని బంధం ఉంది ● ప్రజల ఆశీర్వాదంతో 2028లో మనమే గెలవబోతున్నాం కేటీఆర్

కాకతీయుల పారుషానికి ప్రతీకగా నిలిచిన ఓరుగల్లు గడ్డపై బీఆర్ఎస్ ప్రజా చైతన్య సభ రాజకీయ వేడిని రగిలించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమ చరిత్రను గుర్తుచేస్తూ కేటీఆర్ తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని సభా వేదికపై తెరచూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజాపాలన పేరుతో పర్సంటేజీల పాలన సాగుతోందంటూ పాలకుల తీరును ఎండగట్టారు. కరెంటు కోతలు, సాగునీటి సమస్యలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు కల్పిస్తామన్న భరోసాలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. వరంగల్ అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌కు బహిరంగ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓరుగల్లు గడ్డ నుంచి వినిపించిన కేటీఆర్ రాజకీయ గర్జన తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చకు తెరలేపింది. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)



2

జాతీయ అందాల పోటీల్లో హైదరాబాద్

అమ్మాయి రిషిత పెన్మెత్స సత్తా

స్టార్ మిస్ టీన్ ఇండియా-2026లో ప్రథమ రన్నరప్‌గా ఘన విజయం.. అంతర్జాతీయ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం

2





కేయూ "అసురు" పోసుకుంటున్న వీసి

కాలయాపనతో కాలం గడుపుతున్నాడు

● అక్రమాలన్ని సక్రమం చేయడానికి తెగ ఉత్సాహం చూపిస్తున్నారు ● తల్లి మీద ప్రమాణం చేస్తూ మాట తప్పుతున్న రిజిస్ట్రార్ ● విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు ● ఉద్యోగుల పిఆర్సికి తీవ్ర అంతరాయాలు సృష్టిస్తున్నారు ● పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు నాశనం చేస్తున్నారు ● అట్టహాసంగా గవర్నర్ కార్యక్రమం అక్రమాలను సక్రమం చేయడానికేనా.? ● సూపర్ న్యూమరవి పిహెచ్డి విద్యార్థుల రక్తం తాగుతున్న వీసీ ● అక్రమ ఫైల్ కోసం హైదరాబాదులో తెగ పైరవీలు చేస్తున్నాడు ● అక్రమార్కులకు భూకబ్జాదారులకు పెద్దపీట వేస్తున్నాడు

4

గ్రూప్ అడ్మిన్‌లలో గందరగోళం

వివరాలు 8లో





దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారు: కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్ రెడ్డి

2027 జనాభా లెక్కల్లో ఓబీసీ గణనను చేర్చాలని టీపీసీసీ పీఏసీ సమావేశంలో తీర్మానం

ఓబీసీ గణన అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయాలని పీసీసీ చీఫ్‌కు సీఎం సూచన

సంక్రాంతి తర్వాత ఐదు నెలల పాటు పల్లె పల్లెకు 'ప్రజా బలం' కార్యక్రమం

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం నుంచి రూ. 30,000 కోట్లు సాయం కోరిన ముఖ్యమంత్రి

దేశవ్యాప్తంగా 13 కోట్లు తెలంగాణలో 71 లక్షల ఓట్లు తొలగించారంటూ సీఎం రేవంత్ ఆరోపణ

వివరాలు 4లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

జాతీయ అందాల పోటీల్లో హైదరాబాద్ అమ్మాయి రిషిత పెన్మెత్స సత్తా

స్టార్ మిస్ టీన్ ఇండియా-2026లో ప్రథమ రన్నరప్‌గా ఘన విజయం..
అంతర్జాతీయ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం



హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

జాతీయ స్థాయి అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన 16 ఏళ్ల తెలుగు యువతి రిషిత పెన్మెత్స అద్భుత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. జైపూర్‌లోని జెడ్ స్టూడియోలో నిర్వహించిన స్టార్ మిస్ టీన్ ఇండియా--2026 జాతీయ స్థాయి అందాల పోటీల్లో ప్రథమ రన్నరప్‌గా నిలిచి విశేష గుర్తింపు సాధించింది. దేశవ్యాప్తంగా 14 నుంచి 18 సంవత్సరాల వయసున్న 31 మంది యువతులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వారందరితో పోటీపడి తన ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వంతో రిషిత ప్రత్యేక గుర్తింపు సాధించింది. జాతీయ స్థాయిలో ప్రథమ రన్నరప్‌గా నిలవడం ఆమె ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం రిషిత హైదరాబాద్‌లోని ఒబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో 11వ తరగతి చదువుతోంది. చదువుతో పాటు తనలోని ప్రతిభను మెరుగుపరుచుకుంటూ జాతీయ స్థాయి వేదికపై విజయాన్ని అందుకోవడం అభినందనీయం. ముఖ్యంగా ఒక తెలుగు అమ్మాయిగా దేశవ్యాప్త పోటీల్లో ఈ ఘనత సాధించడం తెలంగాణకు గర్వకారణం. ఈ విజయంతో రిషిత త్వరలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి అందాల పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించి అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని చాటేందుకు సిద్ధమవుతున్న రిషితకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రతిభకు పట్టుదల తోడైతే విజయానికి హద్దులు ఉండవని రిషిత నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

కిట్స్ వరంగల్‌లో ఏఐసీటీఈ-అటల్ ఎఫ్‌డీపీ ప్రారంభం

స్మార్ట్ వ్యవసాయం, రియల్‌టైమ్ అప్లికేషన్లలో ఐఓటీ, డీప్ లెర్నింగ్‌పై శిక్షణ



హసన్ పర్తి, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఏఐసీటీఈ--అటల్ అకాడమీ ఆధ్వర్యంలో వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) ప్రారంభమైంది. స్మార్ట్ వ్యవసాయం, రియల్‌టైమ్ అప్లికేషన్ల కోసం డీప్ లెర్నింగ్‌తో కూడిన ఇంటెలిజెంట్, ఆటోనమస్ ఐఓటీ సిస్టమ్స్ అనే అంశంపై నవంబర్ 16 నుంచి 21 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నవంబర్ 16న కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని న్యూ సెమినార్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ కె. కిషోర్, గౌరవ అతిథిగా డెలాయిట్ సీనియర్ డేటా సైంటిస్ట్ డాక్టర్ అకెం యగంటీశ్వరులు, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, కిట్స్ అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ ఎఫ్‌డీపీ నిర్వహిస్తున్న సీఎస్ఈ విభాగం అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఎడ్జ్ పరికరాలపై ఏఐ మోడళ్లను అమలు చేయడం, స్మార్ట్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, స్మార్ట్ నగరాల్లో ఐఓటీ ఆధారిత ఏఐ పరిష్కారాలను వినియోగించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. రియల్‌టైమ్ ఇంటెలిజెంట్ వ్యవసాయ వ్యవస్థలను రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పాల్గొనే అధ్యాపకులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక కంప్యూటింగ్ పరికరాలు, డీప్ లెర్నింగ్, ఐఓటీ సాంకేతికతలతో రియల్‌టైమ్ ఇంటెలిజెంట్ అగ్రికల్చర్ సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి ఈ ఎఫ్‌డీపీ దోహదపడుతుందని అన్నారు. అధునాతన సైన్స్, టెక్నాలజీ అంశాలను బోధించేందుకు అధ్యాపకులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం అధ్యాపకులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగకరమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ఎఫ్‌డీపీకి కోఆర్డినేటర్‌గా సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పి. నిరంజన్, కో-కోఆర్డినేటర్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.డి. షర్ఫుద్దీన్ వసీం వ్యవహరిస్తున్నారు. నిర్వహణ కమిటీ సభ్యులుగా డాక్టర్ బి. రఘురామ్, డాక్టర్ చింతకింద శ్రీనివాస్, డాక్టర్ పి. విజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ ఎన్.సి. సంతోష్ కుమార్, బి. ధాత్రి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి సహా సుమారు 60 మంది ఇంజినీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓరుగల్లు సభలో గర్జించిన కేటీఆర్





ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఊపందుకుంటున్న బీఆర్ఎస్
ప్రజా చైతన్య సభతో వరంగల్ చరిత్రను వివరించిన కేటీఆర్
కాంగ్రెస్ పార్టీ ఖాళీ కాబోతుందంటూ జోష్యం చెప్పాడు..
ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్న కాంగ్రెస్ పార్టీ..
ప్రజా పాలనలో పర్సంటేజ్ లకే పెద్ద పీట వేస్తున్నారు అంటూ విమర్శించారు
10 ఏళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని సభ స్క్రీన్లపై చూపించిన కేటీఆర్
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అడ్డగోలు హామీలు నెరవేరవు
మూడేళ్లు గడిచిన తెలంగాణ ప్రజలు ముప్ప తిప్పల పడుతున్నారు
కరెంటు కోతలు నీళ్ల కష్టాలు రైతుల ఆక్రందనలు పెరిగిపోతున్నాయి
దేవాలయ భూముల కబ్జాలకు అండగా నిలిచిన సురేఖ మంత్రి పదవి పోగొట్టుకున్నారు
వరంగల్ తో తెలంగాణ రాష్ట్రానికి విడదీయలేని బంధం ఉంది
ప్రజల ఆశీర్వాదంతో 2028లో మనమే గెలవబోతున్నాం కేటీఆర్ : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కాకతీయుల పౌరుషానికి కేరాఫ్ అడ్రస్గా నిలిచిన ఓరుగల్లు ఉద్యమ నేపథ్యం చారిత్రాత్మకమైనదని డాక్టర్ బరిగెల శివ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు ఉద్యమ త్యాగాలకు కేంద్ర బిందువుగా మారిన ఉమ్మడి వరంగల్ ప్రాంతం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక చారిత్రాత్మక కలదని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలుకొని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు వరకు జరిగిన ప్రతి ఉద్యమ పోరాటంలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఉద్యమస్ఫూర్తిని కనపరిచిన ప్రత్యేకమైన ప్రాంతంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిలిచిపోగలదని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంలో ఉద్యమస్ఫూర్తిని కనపరిచి తీవ్రమైన వివక్షతకు గురైన ప్రాంతంగా ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎన్నో అభివృద్ధి ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రాష్ట్రానికి రెండవ రాజధానిగా ఉన్నటువంటి వరంగల్ వెనుకబాటుతనానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా చైతన్య సభ హనుమకొండ జిల్లాలోని కేడీసీ మైదానంలో జరగగా సభకు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొనిన కేటీఆర్ ఉమ్మడి వరంగల్ చరిత్రను ఉద్యమ స్ఫూర్తిని జిల్లా ప్రజలకే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేయడంలో పూర్తి సఫలీకృతమైనారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికిని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ హామీలుగానే మిగిలిపోయి ప్రజా పాలన కాస్త పర్సెంటేజీల పాలనగా మిగిలిపోయిందని కేటీఆర్ పలికిన మాటలకు పూర్తిస్థాయిలో ఏకీభవిస్తున్నామని తెలిపారు. ఇదే ఉమ్మడి వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానం సాక్షిగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తాను అని హామీ ఇచ్చిన మాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 2,500 చొప్పున పెన్షన్ ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కొక్క మహిళకు 87,500 బాకీ పడిందన్న సంగతిని గుర్తు చేశారు. అదే సందర్భంలో మిగతా రెండు సంవత్సరాలు మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చడానికి సుమారు ఒక్కొక్క మహిళలకు 1'50'000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అది కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యం కాదన్న సంగతిని గుర్తు చేస్తూ ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి తన మాటకు కట్టుబడి కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తారన్న మాటకు బదులుగా కనీసం మహిళలకు ఇచ్చిన హామీని ఏకకాలంలో నెరవేర్చగలిగితే తను రాజకీయం వదిలిపెట్టి వెళ్ళిపోగలనని చేసిన సవాల్ రాష్ట్ర మహిళలకు తోడ్పాటు అందించే విధంగా ఉందని అభివర్ణించారు.

ఉద్యమ స్ఫూర్తి....

ఉమ్మడి వరంగల్ జిల్లా అంటేనే ఉద్యమాలకు కేంద్ర బిందువు అంటూ ఉద్యమకారుల రక్తం మరిగిన, ఉద్యమకారులను కేసులతో నిర్బంధించిన, ఉద్యమకారుల జీవితాలను నాశనం చేసిన, ఎక్కడ భయపడకుండా దూసుకుపోతూ ఉద్యమం చేయడంలో తెలంగాణ ప్రాంతంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా వరంగల్ జిల్లా ఆదర్శంగా నిలవగలదంటూ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరిగ్గా 17 సంవత్సరాల క్రితం నవంబర్ 29న అనుమకొండలో నిర్వహించిన ఉద్యమంలో పాల్గొని అరెస్టై ఒక్కరోజు జైలు జీవితాన్ని గడిపిన ఉద్యమ మధుర జ్ఞాపకాలను రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించిన కాగడాల ప్రదర్శన కవాతు చేసిన రోజులను నేటికీ మర్చిపోలేనని కేటీఆర్ తెలియజేయడం ఉద్యమ స్ఫూర్తిని బలపరిచినట్టుగా ఉందన్నారు. 2001లో టిఆర్ఎస్ పార్టీ స్థాపన సందర్భంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ తొలిత వరంగల్ జిల్లాని ఎంచుకొని సభ నిర్వహించిన సంగతిని మర్చిపోలేమన్నారు. నాడు నిర్వహించిన సభతో పాటు రజతోత్సవ సభ కూడా ఉద్యమస్ఫూర్తిగా నిదర్శనంగానే వరంగల్లో నిర్వహించడం జరిగిందని జ్ఞాపకం చేశారన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో పదేళ్ల కేసీఆర్ పాలన లో నీళ్లకు సంక్షేమ పథకాలకు ఎక్కడ ఆటంకాలు సృష్టించబడలేదని కఠోరమైన కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కేటీఆర్ ఒక మహోన్నత దీక్షతో అకుంఠిత దీక్షతో పనిచేసిన విషయాన్ని సభాముఖంగా గుర్తు చేయడం జరిగిందన్నారు. అదే సందర్భంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కోతలను నీళ్ల కరువును రైతులకు యూరియా బస్తాలు సమకూర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిన విషయాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ రెండు ఏకమై బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని తట్టుకోలేక తెలంగాణ ప్రజలను బూరడికొట్టించి ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కినారని హెచ్చరించారు. 10 సంవత్సరాల కాలం పాటు ప్రజాసేవకు కట్టుబడి పని చేసిన టిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు వ్యతిరేకత అనే భావన ఏర్పడడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 అడ్డగోలు హామీలేనంటు అందులో ఏలాంటి సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. మోసమే కాంగ్రెస్ నైజం అనే పరిపాలనకు చరమగీతం పాడాలంటూ కేటీఆర్ మాట్లాడిన విధానాన్ని రాష్ట్ర ప్రజలు స్వీకరించాలని కోరినారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రధాన నాయకులు ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రభుత్వ నిధులను కాంట్రాక్టుల రూపంలో దోపిడీకి పాల్పడుతున్న విషయాన్ని బహిరంగంగా తెలంగాణ ప్రజలకు తెలియజేయగా మరో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో "బీస్" పర్సంటేజ్ చెల్లించనిది ఏ పనులు కావడం లేదంటూ కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయడం రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. మరోవైపు మంచిరేవుల దేవాలయ భూముల్లో జరుగుతున్న కబ్జాలకు అడ్డం పడినందునే మంత్రి కొండా సురేఖ తన పదవిని పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళా అని చూడకుండా కారణం లేకుండా మంత్రి పదవి తొలగించి రేవంత్ రెడ్డి తన ఆధిపత్యాన్ని చలాయించుకుంటున్నాడని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేటీఆర్ మాటలను రాష్ట్ర ప్రజలు ఏ విధంగా తీసుకుంటారో వేచి చూడాలన్నారు.

అభివృద్ధిపై బహిరంగ సవాల్

రైతులకు 100శాతం నీళ్ల వరదలు పారించిన కాలేశ్వరం ప్రాజెక్టు మొదలుకొని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఎక్కడ తగ్గకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను నిధుల వర్షంతో అభివృద్ధి కురిపించిన కెసిఆర్ 10 ఏళ్ల పాలనకు కాంగ్రెస్ పార్టీ మూడేళ్ల పాలనకు పొంతనే లేదని స్పష్టం చేసిన కేటీఆర్ 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి పనులను సభా వేదిక సాక్షిగా స్క్రీన్ పై రాష్ట్ర ప్రజలకు చూపించి నిజాయితీగా చేసిన సేవ అభివృద్ధిని రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన విషయాన్ని జ్ఞాపకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నుండి ఇంచుమించు 750 టీఎంసీ నీరు బయటకు పోతుండగా వాటిని కాపాడుతూ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రైతులకు నీటిని అందించాల్సిన బాధ్యత తీసుకోవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నీటి కొరతను పెంచుతూ నీటి కరువుతో రాష్ట్ర రైతులకు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని వాటి వల్ల కరెంటు కోతలు ఏర్పడి రైతులకు కావలసిన యూరియా బస్తాలు సకాలంలో అందక సర్వ తిప్పల పెడుతున్న మాట వాస్తవం కాదా అంటూ సూటిగా నిలదీసిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడిన విషయాన్ని జ్ఞాపకం చేశారు.బీఆర్ఎస్ హయంలో వరంగల్లో స్థాపించబడిన ఐటీ పార్క్ ఎల్ ఎన్ టి,టెక్ మహీంద్రా లాంటి ప్రధాని ఐటి కంపెనీలు ప్రస్తుతం దినవస్థ స్థితిలో ఉన్నాయని జ్ఞాపకం చేశారు. వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని 24 అంతస్తుల ప్రభుత్వ వైద్యశాల 2,250 పడకలతో ఏర్పాటు పూర్తి చేయబడగా కాంగ్రెస్ పాలన మూడు సంవత్సరాలు గడుస్తున్న దానిని ప్రారంభించకపోవడం పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోనికి తీసుకురాకపోవడం ప్రభుత్వ మొండితనానికి నిదర్శనం అన్నారు. ఆరు మెడికల్ కాలేజీలు కట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. జనగాంలో కట్టిన 100 పడకల ఆసుపత్రి మహబూబాబాద్ లో కట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వరంగల్ ఎయిర్పోర్ట్ భద్రకాళి బండ్ లాంటి ప్రధాన అభివృద్ధి పనులు బీఆర్ఎస్ హయాంలోనే జరిగిన మాట వాస్తవం కాదంటూ కేటీఆర్ మాట్లాడిన విధానాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే టిఆర్ఎస్ పార్టీ చేపట్టిన పనులు కాకుండా స్వతహాగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు చేసిన మేలు ఏమిటో స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని జ్ఞాపకం చేశారు. సభ వేదికగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులకు సిగ్గు శరం మానం ఇజ్జత్ ఏమీ లేవంటూ రాష్ట్ర ప్రజలను పాలించే చాతకాక ప్రభుత్వ సొమ్ములను పర్సెంటేజ్ ల రూపంలో దోచుకోవడానికి పాలిస్తున్నట్లుగా విమర్శించగా రాష్ట్ర ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ తలపెట్టిన ప్రజా చైతన్య సభ రాష్ట్ర ప్రజలలో కొత్త రకమైన ఆలోచనలను పురికిల్పిందని మాత్రం స్పష్టంగా చెప్పగలమన్నారు.

చివరి పలుకులు...

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నీళ్ల కొరతతో కరెంటు కొరతతో విద్యా కొరతతో ఉద్యోగాల కొరతతో ఆర్థిక ఇబ్బందుల కొరతతో చాలా వేదన పడుతున్నారని వాళ్ళని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పైనే ఉందంటూ గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూకబ్జాలు పెరిగిపోయాయని భూకబ్జాలకు కేంద్ర బిందువుగా మారిన ఉమ్మడి వరంగల్ జిల్లాను కరుడుగట్టిన భూకబ్జాదారుల చేతిలో నుండి కాపాడాల్సిన బాధ్యతను జ్ఞాపకం చేస్తూ ప్రభుత్వానికి చెందిన రాజకీయ నాయకులు నేరుగా భూకబ్జాలలో పాల్గొంటున్నారని ప్రధాన నాయకులు అనుచరులు అందరు భూకబ్జాలకు ఎగబడుతున్నారని అందువల్లనే రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వర్షం పడిన ప్రతి సందర్భంలో మహానగరం మునిగిపోయే పరిస్థితిలు ఏర్పడుతున్నాయని వాటి నుండి వరంగల్ ప్రజలను రక్షిస్తూ విద్యావంతమైన ఆరోగ్యవంతమైన సాంకేతికవంతమైన రైతు వ్యాపారంగ వంతమైన అభివృద్ధిని కనపరుస్తూ మహిళలను కార్మికులను ఆటో యూనియన్ లను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను అడ్డకాడి కూలీలను, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను,పార్ట్ టైం ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులను ఆదుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ నాయకులు తమ చిత్తశుద్ధిని కనపరచాలని లేని నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఓడిపోక తప్పదు అంటూ హెచ్చరించారు.



జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 352 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 23, నవంబర్ 2026 | పేజీ 3 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

ఆకాశమంత ఆదర్శవంతుడు ఆర్ఎస్పి



చీకటి దీపాల వెలుగులో మొదలైన చదువు... హార్వర్డ్ వరకు సాగిన ప్రయాణం..

ఐపీఎస్ అధికారిగా దేశసేవ.. బహుజన బిడ్డల భవిష్యత్తు కోసం మరో పోరాటం !

డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్... తెలంగాణ సమాజంలో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి

జన్మదినం సందర్భంగా జై భీమ్ టీవీ ప్రత్యేక కథనం : డాక్టర్ బరిగెల శివ





హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

మహనీయుల జాబితాలలో డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ చేరిపోయారని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల్లో జన్మించి దేశ యువతకు ఆకాశమంత ఆదర్శంగా నిలిచిన అద్భుతమైన ఆదర్శవంతుడని కొనియాడారు. తన జన్మదినం సందర్భంగా ప్రత్యేకమైన కథనంతో సమాజానికి ఆర్ఎస్పి జీవిత విధానంలోని వివరాలను తెలియజేశారు.

ఆర్ఎస్పి జీవన శైలి

ఒకప్పుడు అటవీ ప్రాంతంలో పరిమిత వసతుల మధ్య దీపం వెలుగులో చదువుకున్న బాలుడు... కష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం వరకు చేరుకున్న విద్యార్థి... భారత పోలీస్ సర్వీసులో ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవలందించిన అధికారి... వేలాది మంది పేద, అణగారిన వర్గాల విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపేందుకు కృషి చేసిన మార్గదర్శి... ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం అనే అంశాలతో తనదైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న నాయకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన జీవితంలోని పోరాటం, విద్యా ప్రయాణం, పరిపాలనా అనుభవం, సామాజిక ఉద్యమం, రాజకీయ ప్రస్థానాన్ని ఒకసారి పరిశీలిస్తే ఎన్నో ఆసక్తికరమైన అంశాలు కనిపిస్తాయి. 1967 నవంబర్ 23న జన్మించిన రెపల్లె శివ ప్రవీణ్ కుమార్ బాల్యం అటవీ ప్రాంతాల పరిసరాల్లో గడిచింది. ప్రభుత్వ ఉపాధ్యాయులైన తల్లిదండ్రుల నుంచి విద్య విలువను తెలుసుకున్న ఆయన పరిమిత సౌకర్యాల మధ్య చదువును కొనసాగించారు. చిన్నతనంలో ఎదురైన అనుభవాలు, విద్య కోసం చేసిన ప్రయత్నాలు ఆయనలో పట్టుదలను పెంచాయి. పశువైద్య శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన అనంతరం హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని కెన్నెడీ స్కూల్‌లో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి అంతర్జాతీయ విద్యా అనుభవాన్ని సంపాదించారు. 1995 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా భారత పోలీస్ సర్వీసులో అడుగుపెట్టి సుమారు 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించారు. అయితే ఆయన జీవితంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన అధ్యాయం గురుకుల



విద్యారంగం. తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆంగ్ల భాషా పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను పరిచయం చేయడానికి కృషి చేశారు. గ్రామీణ, గిరిజన, దళిత కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయిలో రాణించగలరనే నమ్మకాన్ని పెంపొందించారు. గురుకుల విద్యార్థిని మలావత్ పూర్ణ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం వంటి విజయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు స్పోరోస్ ఉద్యమాన్ని కూడా ముందుకు తీసుకెళ్లారు. ఉన్నత ప్రభుత్వ పదవిలో కొనసాగకుండా 2021లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని సామాజిక, రాజకీయ రంగాల్లోకి అడుగుపెట్టారు. బహుజన్ సమాజ్ పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 2023లో సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా రాజకీయ బాధ్యతలు నిర్వహిస్తూ విద్య, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, బహుజన రాజ్యాధికారం వంటి అంశాలపై తన గళాన్ని వినిపిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన పాత్రపై కూడా ఆసక్తి నెలకొంది. ఒకవైపు అధికార పక్షం, మరోవైపు ప్రతిపక్షాల మధ్య ప్రజా సమస్యలపై రాజకీయ చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో గురుకుల విద్యార్థుల సమస్యలు, విద్యా వ్యవస్థ, నిరుద్యోగం, సామాజిక సమానత్వం వంటి అంశాలను ఆయన ఏ విధంగా ప్రజా ఉద్యమాలుగా, రాజకీయ



కార్యాచరణగా ముందుకు తీసుకెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో ఆయన ఎలాంటి పాత్ర పోషిస్తారు? బహుజన వర్గాల రాజకీయ ఐక్యతకు ఏ విధంగా కృషి చేస్తారు? విద్య, ఉపాధి, సామాజిక న్యాయం అంశాలపై తన అనుభవాన్ని ఎంతవరకు వినియోగిస్తారు? అనే ప్రశ్నలకు రాబోయే కాలమే సమాధానం చెప్పనుంది. ఒక వ్యక్తి జీవితంలో ఉన్నత పదవులు సాధించడం గొప్ప విషయమే అయినప్పటికీ, తనకు వచ్చిన అవకాశాలను మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగించాలనే ఆలోచన మరింత విలువైనది. దీపం వెలుగులో చదువుకున్న బాలుడి నుంచి ఐపీఎస్ అధికారి వరకు, అక్కడి నుంచి గురుకుల విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసిన విద్యావేత్తగా, ఇప్పుడు సామాజిక న్యాయం కోసం రాజకీయాల్లో కొనసాగుతున్న నాయకుడిగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రస్థానం అనేక కోణాలను కలిగి ఉంది. ఈ జన్మదినం సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, సుదీర్ఘ జీవితం కలగాలని, విద్య, సమానత్వం, ప్రజాసేవ రంగాల్లో ఆయన అనుభవం సమాజానికి మరింత ఉపయోగపడాలని జై భీమ్ టీవీ హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తోంది.







సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారు

కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్ రెడ్డి
2027 జనాభా లెక్కల్లో ఓబీసీ గణనను చేర్చాలని
టీపీసీసీ పీఏసీ సమావేశంలో తీర్మానం
ఓబీసీ గణన అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయాలని
పీసీసీ చీఫ్‌కు సీఎం సూచన
సంక్రాంతి తర్వాత ఐదు నెలల పాటు పల్లె పల్లెకు 'ప్రజా బలం' కార్యక్రమం
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం నుంచి
రూ. 30,000 కోట్లు సాయం కోరిన ముఖ్యమంత్రి
దేశవ్యాప్తంగా 13 కోట్లు తెలంగాణలో 71 లక్షల
ఓట్లు తొలగించారంటూ సీఎం రేవంత్ ఆరోపణ

జై భీమ్ న్యూస్, హైదరాబాద్

2027 జనాభా లెక్కల్లో ఓబీసీ (OBC) గణనను తప్పనిసరిగా చేర్చాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే జనాభా లెక్కల్లో ఓబీసీ గణనను చేర్చాలంటూ ఈ సమావేశంలో కాంగ్రెస్ పీఏసీ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ విషయమై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌కు ముఖ్యమంత్రి సూచించారు. గత 100 ఏళ్ల చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణనను విజయవంతంగా చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత 5 నెలల పాటు 'ప్రజా బలం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలంతా ప్రతి గ్రామాన్ని సందర్శించాలని పిలుపునిచ్చారు. నాయకులకు నిర్దిష్ట బాధ్యతలు అప్పగిస్తామని, నిధుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు ఇప్పటికే సముచిత పదవులు దక్కాయని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో, తెలంగాణ నూతన ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన బి.ఎం. సందీప్‌కు ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. సీనియర్ నాయకుడిని రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించినందుకు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల సరిపడా వర్షపాతం నమోదు కాలేదని, ఈ పరిస్థితులను అధిగమించడానికి కేంద్రం రూ. 30,000 కోట్లు ఆర్థిక సాయం అందించాలని కోరారు. రైతులు ఆరుతడి పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొరత ఏమీ లేదని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలు, మన పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక సైతం తీవ్ర కరవును ఎదుర్కొంటున్నాయని గుర్తుచేశారు. రాబోయే 8 నెలల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రాజెక్టుల్లోని నీటి వనరులను పూర్తిగా తాగునీటి అవసరాలకే కేటాయిస్తున్నామని వెల్లడించారు. వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ 20,000 మెగావాట్లకు చేరినప్పటికీ, విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేసి పంటలను కాపాడామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరో పెద్ద కార్యక్రమాన్ని చేపట్టనుందని, ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో లబ్ధిదారుల సంఖ్య భారీగా పెరిగిందని తెలిపారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో ప్రధాని నరేంద్ర మోదీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచే దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మహిళల ఓట్లను వలసల పేరుతో తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ (ꟻ×=) ముసుగులో కేంద్రం ఓట్లను గల్లంతు చేస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లు, ఒక్క తెలంగాణలోనే 71 లక్షల ఓట్లను తొలగించారని సీఎం పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో 'సైమన్ గో బ్యాక్' తరహాలోనే, ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులు 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' నినాదంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంటిపేరులో చిన్న తేడా వచ్చినా ఓట్లను తొలగిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్‌వోలు ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బీజేపీ దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, లేనివారుగా రెండు వర్గాలుగా విభజిస్తూ, ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మారుస్తోందని ఆయన ఆరోపించారు.

కాజీపేట టౌన్ ప్లానింగ్‌లో 'వినోదాల' వ్యవహారం..

దరఖాస్తుదారులకు చుక్కలు!
అనుమతుల పేరుతో వరుస కొర్రీలు..
కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
పెండింగ్ దరఖాస్తులపై ఉన్నతాధికారుల మౌనం ఎందుకు?
విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?

కాజీపేట, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)



కాజీపేట టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారి వ్యవహారశైలిపై వస్తున్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రజలకు నిబంధనల పేరుతో వరుస కొర్రీలు పెడుతూ అనుమతుల ప్రక్రియను జాప్యం చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. అవసరమైన పత్రాలు సమర్పించినా ఒక్కో అభ్యంతరం పరిష్కరించగానే మరో కొర్రీ తెరపైకి వస్తోందని, దీంతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటిపై వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా? లేక అనవసర జాప్యానికి కారణమవుతున్నాయా? అన్న అంశాలపై ఉన్నతాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అనుమతుల జారీలో జాప్యంపై రికార్డుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణల్లో వాస్తవాలు తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించాల్సిన కార్యాలయాల్లో అనవసర ఇబ్బందులకు తావుండకూడదని, పెండింగ్ దరఖాస్తుల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు తనపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారి వివరణ ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణకు ఆదేశిస్తారా? లేక ప్రజల ఫిర్యాదులు కాగితాలకే పరిమితం అవుతాయా? అన్నది వేచి చూడాలి.

కేయూ "అసురు" పోసుకుంటున్న వీసి

కాలయాపనతో కాలం గడుపుతున్నాడు
అక్రమాలన్ని సక్రమం చేయడానికి తెగ ఉత్సాహం చూపిస్తున్నారు
తల్లి మీద ప్రమాణం చేస్తూ మాట తప్పుతున్న రిజిస్ట్రార్
విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు
ఉద్యోగుల పిఆర్సీకి తీవ్ర అంతరాయాలు సృష్టిస్తున్నారు
పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు నాశనం చేస్తున్నారు
అట్టహాసంగా గవర్నర్ కార్యక్రమం అక్రమాలను సక్రమం చేయడానికేనా.?
సూపర్ న్యూమరవి పిహెచ్డి విద్యార్థుల రక్తం తాగుతున్న వీసీ
అక్రమ ఫైల్ కోసం హైదరాబాదులో తెగ పైరవీలు చేస్తున్నాడు
అక్రమార్కులకు భూకబ్జాదారులకు పెద్దపీట వేస్తున్నాడు

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :-



కాకతీయ విశ్వవిద్యాలయంలో అవినీతి అక్రమాల పరంపర విపరీతంగా పెరిగిపోవడానికి వీసీ ప్రతాపరెడ్డి అసమర్థ పాలనే కారణం అని విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. విసి పదవి బాధ్యతలు చేపట్టాక ఇంచుమించు సంవత్సరం తదనంతరం పత్రికా సమావేశం నిర్వహించి పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు న్యాయం జరగబోతుందంటూ పత్రిక సమూహంగా ప్రతిజ్ఞ చేసి రెప్పపాటులో దానిని మరిచిపోయి ప్రభుత్వంపై నెట్టివేస్తూ తనకేం సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుండడం తీవ్రమైన దుర్మార్గమని పార్ట్ టైం అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. వాళ్ల న్యాయబద్ధమైన సమస్యపై బహిరంగ చర్చకు రావడానికి కేయూ అధికారులలో ఏ ఒక్కరికి ధైర్యసహస్యాలు లేకపోయినప్పటికీ అధికారం అనే పదవులను అడ్డం పెట్టుకొని ఇంచుమించు వాళ్ళ రక్తం తాగుతున్నట్లుగా ప్రవర్తిస్తుండడం వీసీ ప్రతాపరెడ్డికే చెల్లుబాటు అవుతుంది. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్నడూ లేని విధంగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం తను ఒక బడుగు బలహీన సామాజిక వర్గానికి చెందిన అధికారి అయినప్పటికీ దానిని మర్చిపోయే అధికార పదవి రాగానే అక్రమార్కుల కొమ్ము కాస్తూ అవినీతి పరులను కాపాడడం కోసం పదవిలో కొనసాగడం విశ్వవిద్యాలయ నాశనాన్ని కోరుకుంటున్నాట్లుగా కనిపిస్తుందని విశ్వవిద్యాలయం మేధావులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపర్ న్యూమరరీ సీట్ల కోసం స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ మండలి ఆధ్వర్యంలో మూడుసార్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ దానిని స్టాండింగ్ కమిటీలో డీన్స్ కమిటీలో ప్రిన్సిపల్స్ కమిటీలో అనుమతులు పొందుకున్నప్పటికిని వాళ్ల జీవితాలను నాశనం చేయడానికి వీసీని తప్పుదోవ పట్టించి ప్రభుత్వం పేరు చెబుతూ విద్యార్థులను చిత్రహింసలకు గురిచేయడం ఎంతవరకు నిజాయితో పత్రిక ముఖంగా బహిరంగ ప్రకటన చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. పలు సందర్భాల్లో విద్యార్థుల సీట్ల కేటాయింపులకు తను పూర్తి బాధ్యత తీసుకుంటానని తన తల్లిపై ప్రమాణం చేసి తీరా విద్యార్థులకు న్యాయం జరగాల్సిన సందర్భంలో సీట్ల కేటాయింపు విషయం వచ్చేసరికి తనకేం సంబంధం లేదు అంతా వీసీకే తెలుసు అంటూ తప్పించుకోవడం విద్యార్థుల జీవితాలకు శాపంగా మారుతుంది. అదే సందర్భంలో సుమారు వందలసార్లు 32 మంది విద్యార్థులకు సీట్లు ఇస్తానని ప్రమాణం చేసిన వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి నాకేం సంబంధం లేదు విద్యా కార్యదర్శి యోగితరాలతో చెప్పిస్తే ఇస్తానంటూ విద్యార్థులను వేధిస్తూ తన కాలాన్ని గడుపుతున్నాడు. వారానికి కేవలం రెండు నుండి మూడు రోజులు మాత్రమే కేయూలో గడుపుతూ మిగతా సమయం అంతా హైదరాబాదులో ఉంటూ మీటింగ్లకు వెళుతున్నానని కేయూలో ప్రచారం చేయిస్తూ కేయూలోని అక్రమ ఫైల్లను విద్యా కార్యదర్శి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలలో సక్రమం చేయిస్తూ వాటిని పాలకమండలి సమావేశాల్లో బలవంతంగా ఆమోదింప చేసుకొని అధికార హోదాలో తన ఆధిపత్యాన్ని చలాయించుకుంటున్నాడని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.వీసీ రిజిస్ట్రార్లు ఒకరి మీద ఒకరు నెట్టి వేసుకుంటూ విద్యార్థుల ఉసురు పోసుకోవడమే కాకుండా విద్యార్థులను సుమారు వందసార్లు హైదరాబాద్కు పంపించి కేయూ పరిధిలో పరిష్కారం కావాల్సిన సమస్యను ప్రభుత్వం వద్ద నుండి తెచ్చుకోమని వేధిస్తున్నారు. విసి రిజిస్ట్రార్ ఇరువురు విశ్వవిద్యాలయ సమాజంలో విద్యార్థులపై తప్పుడు ప్రచారాలు చేయిస్తూ ఒక లంబిన్ గ్యాంగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు ఆడుతున్నారని ఆశావాహక విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అక్రమాలన్నీ సక్రమం చేయడంలో విద్యా కార్యదర్శి యోగితరాణ ఏ విధంగా అంగీకరిస్తూ సంతకాలు చేస్తున్నారో తెలియదు గానీ విద్యార్థుల విషయం అనేసరికి సంబంధం లేని కమిటీ వేయించి విద్యార్థులను చిత్రవధకు గురి చేస్తున్నట్లు కేయూ విసి రిజిస్ట్రార్ ప్రత్యక్షంగా ప్రచారం చేయడం ఎంత దుర్మార్గమో విశ్వవిద్యాలయం మేధావులు అర్థం చేసుకోవాల్సి ఉంది.

ఎవరి అభయహస్తం ఎవరికి మేలు చేస్తుంది.

మహిళను వేధించిన కేసులో జైలుకు పోయి వచ్చిన వ్యక్తికి పదోన్నతి కల్పించడానికి వీసీ రిజిస్ట్రార్లకు ఎలా గొప్పది అనిపించిందో అట్టి ఫైల్ పై సుమాయాసంగా సంతకాలు చేసిన విద్యాకార్యదర్శి పాలకమండలి సభ్యులు కాకతీయ విశ్వవిద్యాలయానికి వాళ్ల నిజాయితీని చాటుకోవడం కోసం బహిరంగ ప్రకటనలు చేయగలరా అంటూ విద్యార్థి సంఘాలు సవాల్ విసిరుతున్నాయి. పైగా అక్రమార్కులతో అవినీతిపరులతో పాలన గడుపుతున్న వీసి వచ్చిన కొత్తలో ప్రతి అధికారికి సంవత్సర కాలం పాటు మాత్రమే అధికార హోదాలో కొనసాగిస్తూ ఇతరులకు అవకాశం కల్పిస్తానని ప్రమాణపూర్తిగా హామీ ఇచ్చి తన క్యాబినెట్లో పూర్తిగా అక్రమార్కులతో అవినీతిపరులతో పాలన సాగించడం దేనికి నిదర్శనమో వీసీ ప్రతాపరెడ్డి బహిరంగంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది. రెండు సంవత్సరాల పాలన పూర్తయినప్పటికిని కేయూ భూముల కబ్జాలపై కనీసం శ్రద్ధ చూపని వీసీ రిజిస్ట్రార్, పాలన అధికారులు, పాలకమండలి సభ్యులు భూములను కాపాడిన ఉద్యమకారులపై జర్నలిస్టులపై భూకబ్జాదారులను ఉసిగోల్పుతూ వాళ్ళ నిజాయితీని చాటుకుంటున్నారని ఆధారాలతో కూడిన విమర్శలు విపరీతమైన చర్చకు వస్తున్నాయి. అట్టహాసంగా గవర్నర్ కార్యక్రమం ఏర్పాటు చేయడం వెనకాల విజిలెన్స్ కమిటీకి విరుద్ధమైన పీహెచ్డీ అవార్డులను గవర్నర్ చేతుల మీదుగా ఇప్పించి సక్రమం చేయడం కోసం కేయూ పాలన అధికారులు రహస్య కుట్రలు పండినట్లుగా కేయూలో విపరీతమైన చర్చలు నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ కమిటీ గతంలో జరిగిన పీహెచ్డీ ప్రవేశాలలో అవకతవకలు జరిగాయని నివేదించినప్పటికీ వాటికి కారకులైన అధికారులను కేటగిరి 1 నోటిఫికేషన్ లో అక్రమంగా అడ్మిషన్స్ పొందుకున్న డిగ్రీ కళాశాల అధ్యాపక పరిశోధకులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి వాళ్లకే గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాలు ఇప్పించడం ఎంతటి అక్రమమో కేయూ మేధావులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయిలో రద్దు చేయబడిన నోటిఫికేషన్ 04/2012 సంబంధించి వీసీ ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ రామచంద్రం వాళ్లకు విశ్వవిద్యాలయ సొమ్మును అప్పనంగా జీతాలు చెల్లిస్తూ బోనసుగా అధికార పదవులలో కొనసాగించడం అధికారుల అక్రమ దుర్మార్గాలకు పెద్దపీట వేసినట్లుగా కల్లకద్దినట్లు కనిపిస్తుంది. పాలన అధికారులకు అనుకూలమైన అధికారులపై ఒక రకమైన సానుభూతి అనుకూలంగా లేని అధికారులపై మరో రకమైన స్వభావాన్ని కనవరుస్తూ పాలనధికారులే విద్యార్థి సంఘాలచే దాడులు చేయిస్తూ ధర్నాలు చేయిస్తూ వాల్లను భయభ్రాంతులకు గురిచేస్తూ వాళ్ళను చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని విశ్వవిద్యాలయంలో తీవ్రమైన చర్చ నడుస్తున్నట్లు నిజాయితీ కలిగిన విద్యార్థి సంఘాలు వాపోతున్నారు.

నాయకుల పట్టింపు ఎక్కడ.

కేయూ అధికారుల బరితెగింపు తనం దినదినానికి పెరిగిపోతుండగా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమకారుల జీవితాలను నాశనం చేస్తున్న వీసీ రిజిస్ట్రార్ ఆగడాలను దగ్గరుండి పరిశీలిస్తూ తమకేం తెలవనట్లుగా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట్ పరకాల్ వరంగల్ శాసనసభ్యులతో పాటు వరంగల్ ఎంపీ విశ్వవిద్యాలయానికి అతి సమీపంగా ఉంటూ కూడా విద్యార్థులకు ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందించకపోవడం వాళ్లకు న్యాయం చేయలేకపోవడం తీవ్రమైన విచారం. మొన్నటికి మొన్న జరిగిన 131పార్ట్ టైం అధ్యాపకుల నియామకాల్లో సుమారు 9 విభాగాలలో అధికారులు డబ్బులకు లాలూచి పడి విద్యార్థుల ప్రతిభను దెబ్బ కొట్టి వాళ్లకు అనుకూలమైన వర్గాలకు ఆర్డర్స్ మంజూరు చేయించుకుని విశ్వవిద్యాలయంలో అక్రమాల పరంపర ఎంత జోరుగా సాగుతుందో చెప్పకనే చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు న్యాయం జరగాల్సిన పరిస్థితుల్లో వీసీ రిజిస్ట్రార్ కొంతమంది అరాచక శక్తులను అసాంఘిక శక్తులను లంపెన్ ముఠాలను రంగంలోనికి దింపుతూ విద్యార్థులను, వాళ్లతో పాటు ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను బెదిరింపులకు పాల్పడుతున్నారని అంతే కాకుండా పోలీస్ అధికారులచే అణిచివేసే కుట్రలు పన్నుతూ తమ అధికార అక్రమ ఆధిపత్యాన్ని నిరంతరం కొనసాగించుకునే విధంగా వాళ్ల పదవులకు డోకా లేకుండా చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విశ్వవిద్యాలయ సమాజం తీవ్ర స్థాయిలో విమర్శిస్తుంది. ఒక్కరంటే ఒక్క రాజకీయ నాయకుడు విద్యార్థుల సమస్యల పట్ల స్పందించకపోవడం వాళ్లకు న్యాయం చేయకపోవడం పార్ట్ టైం అధ్యాపకుల నియామకాల్లో జరిగిన అక్రమాలపై స్పందించకపోవడం విశ్వవిద్యాలయ నాశనాన్ని దగ్గరుండి పెంచి పోషిస్తున్నట్లుగా ఉందని భావించాల్సి ఉంటుంది. విద్యార్థుల బాధలను విద్యార్థుల గోసలను తట్టుకోలేక కొన్ని సందర్భాల్లో పోలీస్ అధికారులు వాళ్లకు న్యాయం చేయమని అధికారులకు తెలియజేస్తున్నప్పటికిని అధికారుల బరితెగించిన తనం మాత్రం విద్యార్థుల ప్రాణాలు తీయడానికే ప్రయత్నిస్తున్నారు తప్ప విద్యార్థులను కాపాడాలన్న సోయి,సిగ్గు శరం, మాత్రం లేకుండా పోతుందనేది పచ్చి వాస్తవం..... విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి తన మాట నిలబెట్టుకుంటూ విద్యార్థులకు న్యాయం చేయాలని ఉద్యోగులకు న్యాయం చేయాలని విశ్వవిద్యాలయ అధికారుల మొండి వైఖరిని నశింపజేయాలని విశ్వవిద్యాలయ సమాజం మొరపెట్టుకుంటుంది.

కేయూ అధికార వ్యవస్థలో అక్రమాలు త్వరలో.....

చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించడం బాధ్యత - డాక్టర్ అనితా రెడ్డి

హన్మకొండ, నవంబర్ 22(జై భీమ్ న్యూస్)

చిన్నారులు అంగవైకల్యానికి గురికాకుండా ఆరోగ్యవంతంగా ఎదగాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. నవంబర్ 22 ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమకొండ వడ్డెర బస్తీ, బాలసముద్రంలోని పోలియో కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టినప్పటి నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను సమీప పోలియో కేంద్రానికి తీసుకెళ్లి చుక్కలు వేయించడం బాధ్యతగా భావించాలని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించడం వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమిష్టి కృషితో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి చిన్నారులకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించాలని డాక్టర్ అనితా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, చిన్నజీయర్ స్వామి





రామల సునీత, కార్యనిర్వహణాధికారి

వరంగల్, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆదివారం ఉదయం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ధర్మకర్తలు, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారు కూడా భద్రకాళీ దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభం, వేదస్వస్తి, మంగళవాద్యాలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా గోకులంలోని గోవులకు ప్రదక్షిణ చేసి పశుగ్రాసం అందించిన అనంతరం వల్లభ గణపతిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆలయంలో ప్రదక్షిణ చేసి గర్భాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. స్వామివారి ప్రవచనాలను భక్తులు ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం కావడంతో భద్రకాళీ అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

టౌన్ ప్లానింగ్‌లో తెరవెనుక పెత్తనం ఎవరిది?

లీగల్ సెల్లో (న)రేసు గుర్రం పరుగులు ఎక్కడి వరకు....
ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగి చుట్టూ అధికార వ్యవస్థ నడుస్తోందా?
'సలాం.. నజరానా' ఆరోపణలపై విచారణ ఏదీ?
22 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల విధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
చైన్ మాన్ లను కూడా వదలని (అడ్వకేట్) కంప్యూటర్ ఆపరేటర్

గ్రేటర్ వరంగల్, 22 నవంబర్ (జై భీమ్ న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారిక పరిపాలనకు సమాంతరంగా మరో వ్యవస్థ పనిచేస్తోందా? ప్రభుత్వ ఉద్యోగుల విధులపై ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రభావం చూపుతున్నారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు విభాగంలో చర్చనీయాంశంగా మారాయి. భవన నిర్మాణ అనుమతులు, క్షేత్రస్థాయి తనిఖీలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు వంటి కీలక బాధ్యతలు నిర్వహించే విభాగంలో అనధికార జోక్యం, సలాములు, నజరానాల పేరుతో ఒత్తిళ్లు తెస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి కార్యాలయ వ్యవహారాల్లో అసాధారణ ప్రభావం చూపుతున్నారనే ఫిర్యాదులు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లాల్సిన అవసరం ఉంది. తన అధికారిక విధుల పరిధిని దాటి ఉద్యోగుల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారా? బయటి వ్యక్తులకు అడ్వకేట్‌గా పరిచయం చేసుకుంటున్నారనే ప్రచారంలో వాస్తవమెంత? సలాములు, బహుమతులు, నజరానాల పేరుతో ఉద్యోగులపై ఒత్తిళ్లు తెస్తున్నారనే ఆరోపణలకు ఆధారాలున్నాయా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. మరోవైపు విభాగంలో పనిచేస్తున్న 22 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల (ప్రొబేషనరీ పిరియడ్ లో) విధుల నిర్వహణ, క్షేత్రస్థాయి తనిఖీలు, అనుమతుల ప్రక్రియపై ఎవరి పర్యవేక్షణ కొనసాగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చైన్‌మెన్లను విధులకు సంబంధం లేని ఆర్థిక లావాదేవీల కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు కూడా పరిశీలనకు రావాలి. ఆశించిన మొత్తం అందలేదనే కారణంతో ఇంటి గోడ కూల్చివేతకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత నోటీసులు, ఉత్తర్వులు, కూల్చివేత రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అలాగే కార్యాలయ సమయం అనంతరం లీగల్ సెల్‌లో జరుగుతున్నాయని ప్రచారంలో ఉన్న సమావేశాల ఉద్దేశం, వాటి అధికారిక అనుమతులపై కూడా స్పష్టత అవసరం. ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో కొందరు ఇన్‌స్పెక్టర్లు ఆర్థిక సహాయం అందించారనే ప్రచారాన్ని కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుగా అర్థం చేసుకోకుండా, అవసరమైతే సంబంధిత ఉద్యోగుల వాంగ్మూలాలతో వాస్తవాలను నిర్ధారించాలి. ఈ నేపథ్యంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విధుల పరిధి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల బాధ్యతలు, చైన్‌మెన్ల పని తీరు, పెండింగ్ ఫైళ్ల కదలిక, కూల్చివేతల అనుమతులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి. ఫిర్యాదులు ఎదుర్కొంటున్న వ్యక్తుల వివరణ తీసుకోవడంతో పాటు సంబంధిత రికార్డులను పరిశీలించి నిష్పక్షపాత విచారణ జరపాలి. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయంలో అధికారం అనేది హోదా, బాధ్యతల ఆధారంగా ఉండాలి తప్ప వ్యక్తిగత ప్రభావం లేదా అనధికార పెత్తనం ఆధారంగా కాదు. ప్రజల భవిష్యత్తుతో ముడిపడిన నిర్మాణ అనుమతులు, ఉద్యోగుల విధులు, కూల్చివేతల వంటి అంశాలు ఎవరి వ్యక్తిగత నిర్ణయాలకు వేదిక కాకూడదు. టౌన్ ప్లానింగ్ విభాగంలో నిజంగా అధికారిక వ్యవస్థే పనిచేస్తోందా? లేక తెరవెనుక మరో వ్యవస్థ నడుస్తోందా? అన్న సందేహాలకు కమిషనర్ సమగ్ర విచారణతో సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. బల్దియాలో పారదర్శకత మాటల్లో కాదు.. చర్యల్లో కనిపించాలి.



ఇందిరమ్మ బీమా నమోదు ప్రక్రియపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా కల్పించాలి..
నమోదు వివరాల్లో తప్పులకు తావుండొద్దు
కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాలను సందర్శించి లబ్ధిదారుల వివరాల సేకరణ, దరఖాస్తుల నమోదు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. శంభునిపేట ఎస్సీ కమ్యూనిటీ హాల్, రంగశాయిపేట మహిళా స్వశక్తి భవనం, పర్వతగిరి రైతు వేదిక, గ్రామ పంచాయతీ కార్యాలయం, నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సంపేట ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, దుగ్గొండి మండలం గిర్నిబావి, గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని నమోదు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.



నమోదు కోసం వచ్చే ప్రజలకు పథకంపై పూర్తి సమాచారం అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ అర్హులైన కుటుంబాలెవరూ పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో డీఆర్డీవో నాగ పద్మజ, జడ్పీ సీఈవో వసంత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, సంబంధిత మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

96.43 శాతం లక్ష్యం సాధన.. 4,264 మంది చిన్నారులకు పోలియో చుక్కలు





కమలాపూర్, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. వివిధ గ్రామాల్లో గ్రామ సర్పంచుల చేతుల మీదుగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్‌తో కలిసి డాక్టర్ రోహిత్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అంబాల శ్రీరాములపల్లి, గూనిపర్తి, మాదన్నపేట, శనిగరం గ్రామాలను సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 4,422 మంది ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఆదివారం 4,264 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 96.43 శాతం లక్ష్యాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ అరుణ్, డాక్టర్ మానస, డాక్టర్ మాధవి, డాక్టర్ రమ్య, హెచ్ఈఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు అమృత, వెంకటరమణారెడ్డి, ప్రభాకర్, స్టాఫ్ నర్సులు శాలిని, ప్రమీల, సరిత, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోహన్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అధికారులు అభినందనలు తెలిపారు.

ఆల్ ఇండియా క్రిస్టియన్ మిషన్‌లో అంబాల ప్రశాంత్‌కు కీలక బాధ్యతలు

సౌత్ ఇండియా ప్రెసిడెంట్‌గా, జాతీయ అధికార ప్రతినిధిగా నియామకం..
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్‌చార్జిగా బాధ్యతలు



ALL INDIA CHRISTIAN MISSION
TO PROTECT & SERVE
Regd. No. 379/2015

AMBALA PRASHANTH

Appointment Letter For The Role Of South India President & National Spokes Person (Telangana & Andhra Pradesh states In charge).

Iam Pleased to Confirm Mr. Ambala Prashanth your appointment by the ALL INDIA CHRISTAIN MISSION. It gives us immense pleasure and happiness to welcome you to the role of [South India President & National Spokes Person] (Telangana & Andhra Pradesh states Incharge) with us at [ALL INDIA CHRISTIAN MISSION]. Thank you for choosing to support the ministry of by faithful dedication of your skills and time. We loo om the effective Date.**21/11/2026**

All India Christian Mission exists to serv nd developing the leaders in the Church. It is a hu ote communal harmony and understanding between th the issues of any atrocities on the minorities in particul tes with all likeminded organisations that are servin eal with the issues of Dalits, Tribals, OBCs and othe ons like from the Christian, Muslim, Buddhist, Sikh an

Uniting with the love of Christ, we will lea will enable us to be open to where God wants to lea for volunteering for this noble work and for agreein ity. Congratulations and welcome for being a pa of [ALL INDIA CHRISTIAN MISSION].

Dr.EDWIN SIMON
Founder / President

For ALL INDIA CHRISTIAN MISSION

National Office C-8 I[st] Floor South Extension-phase-4thNew Delhi-110049

హనుమకొండ, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)

ఆల్ ఇండియా క్రిస్టియన్ మిషన్‌లో అంబాల ప్రశాంత్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. సౌత్ ఇండియా ప్రెసిడెంట్‌గా, జాతీయ అధికార ప్రతినిధిగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఆయనను నియమించారు. ఈ మేరకు ఆల్ ఇండియా క్రిస్టియన్ మిషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎడ్విన్ సైమన్ శనివారం అధికారికంగా ప్రకటించారు.

మతసామరస్యం, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతా

ఈ సందర్భంగా అంబాల ప్రశాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన సంస్థ జాతీయ అధ్యక్షుడికి, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని మతాల వారిని కలుపుకొని క్రీస్తు ప్రేమ, శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ఎవరికి ఎలాంటి కష్టం, ఇబ్బంది ఎదురైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తానని పేర్కొన్నారు. సంస్థ లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

నేదునూరి సునీల్ ఆధ్వర్యంలో 65వ డివిజన్‌లో సంక్షేమ కార్యక్రమాల సందడి





పల్స్ పోలియో, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లాపూర్, మునిపల్లి, చింతగట్టు గ్రామాల్లో పలు కార్యక్రమాలు

హాసన్ పర్తి, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్, మునిపల్లి, చింతగట్టు గ్రామాల్లో ఆదివారం పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్ ఆధ్వర్యంలో ఎల్లాపూర్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం, మునిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, చింతగట్టులో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భాష బోయిన కుమారస్వామి, సీనియర్ నాయకుడు ఎర్ర ప్రకాష్ పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. గ్రామంలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తు అని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఎవరైనా చిన్నారులు మిగిలిపోయినట్లయితే వెంటనే ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. మునిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్ హాజరయ్యారు. మండల ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, ఎల్లాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మునిపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గాజుల సులోచన, ఎల్లాపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు భాష బోయిన కుమారస్వామి, మునిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కిషన్ పాల్గొన్నారు. గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి కొత్త బట్టలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో గొప్పదని, కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. 65వ డివిజన్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు. చింతగట్టు గ్రామానికి చెందిన దోమల చంద్రయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న చంద్రయ్యకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, చింతగట్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగర్, రవి, కిషన్, ఎల్లాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని చెక్కును అందజేశారు. చెక్కు అందుకున్న చంద్రయ్య, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, 65వ డివిజన్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. వైద్య సహాయం అవసరమైన వారు తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఎమ్మెల్యే నాయిని

కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు, మిషన్ల పంపిణీ..

పదో బ్యాచ్ ముగింపు వేడుకలో ఎంపీ కడియం కావ్య





హనుమకొండ, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)

మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ ములుగు రోడ్డులోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ సెంటర్‌లో మైనారిటీస్ ఇంటెలెక్చువల్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం పదో బ్యాచ్ ముగింపు వేడుకకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మైనారిటీస్ ఇంటెలెక్చువల్ ఫోరం పదో బ్యాచ్ వరకు క్రమబద్ధంగా శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. మహిళలు తమ నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకొని స్వయంకృషితో ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. మహిళలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు సబ్సిడీలు, ప్రభుత్వ సహకారం అందించే అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి నేర్చుకున్న నైపుణ్యాలతో స్వయం ఉపాధి పొందాలని సూచించారు. కుటుంబ అభివృద్ధిలో మహిళల ఆర్థిక భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. మైనారిటీ వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థినులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలని, ముఖ్యంగా నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పేద విద్యార్థినులకు కౌన్సెలింగ్, మార్గదర్శనం, అవసరమైన సహకారం అందించాలని ఫోరం ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమానికి రెండోసారి హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మైనారిటీస్ ఇంటెలెక్చువల్ ఫోరం అధ్యక్షురాలు డాక్టర్ అనిఫ్ సిద్ధికి, కార్యదర్శి కలీం, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు పెంచుతూ విక్రయిస్తున్న బీటెక్ విద్యార్థి అరెస్ట్

రెండు గంజాయి మొక్కలు, 4 గ్రాముల ఎండిన గంజాయి స్వాధీనం



హైదరాబాద్, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

గంజాయి మొక్కలు పెంచుతూ, వాటిని విక్రయిస్తున్న ఓ బీటెక్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. మల్కాజిగిరి జోన్ ఎస్ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 22 ఏళ్ల యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలాజీనగర్, సంతోషినగర్ ప్రాంతాల్లో నిందితుడి వద్ద నుంచి రెండు గంజాయి మొక్కలు, 4 గ్రాముల ఎండిన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.5 వేలుగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి మొక్కలను పెంచడంతో పాటు విక్రయాలకు పాల్పడుతున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రైలులో మరిచిపోయిన బ్యాగును సురక్షితంగా అప్పగించిన కాజీపేట రైల్వే పోలీసులు



కాజీపేట, నవంబర్ 22 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

రైల్వే ప్లాట్‌ఫామ్‌పై మరిచిపోయిన మహిళా ప్రయాణికురాలి బ్యాగును గుర్తించి, అందులోని విలువైన వస్తువులతో సహా సురక్షితంగా తిరిగి అప్పగించి కాజీపేట రైల్వే పోలీసులు మానవత్వం చాటుకున్నారు. విజయవాడకు చెందిన అశ్విక అనే మహిళ కుటుంబ సభ్యుల వివాహానికి హాజరయ్యేందుకు కాజీపేటకు వచ్చారు. అనంతరం తిరిగి విజయవాడ వెళ్లేందుకు కాజీపేట రైల్వే స్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కుతున్న సమయంలో హడావుడిలో తన బ్యాగును ప్లాట్‌ఫామ్‌పైనే మరిచిపోయారు. రైలు ఎక్కిన తర్వాత బ్యాగు మరిచిపోయిన విషయాన్ని గుర్తించిన ఆమె వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాజీపేట రైల్వే ఎస్ఐ అభినవ్ వెంటనే స్పందించి, తన సిబ్బంది సర్వేశ్, రాఘవేంద్ర, రామకృష్ణ, గౌస్ అహ్మద్‌లతో కలిసి ప్లాట్‌ఫామ్‌పై బ్యాగు కోసం వెతికారు. అనంతరం బ్యాగును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బ్యాగులో ఒక స్మార్ట్‌ఫోన్, రూ.3,000 నగదు, ఇతర ముఖ్యమైన పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మహిళకు బ్యాగును అందులోని వస్తువులతో సహా సురక్షితంగా తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్ఐ అభినవ్ ప్రయాణికులు రైలు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తమ వ్యక్తిగత వస్తువులు, విలువైన సామగ్రి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రయాణికుల భద్రతతో పాటు వారి వస్తువుల రక్షణకు రైల్వే పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

కొండగట్టు అంజన్న నిజరూప దర్శనానికి భక్తుల వెల్లువ.. ఒక్కరోజే రూ.7.40 లక్షల ఆదాయం

కొండగట్టు, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చందనం తొలగింపు అనంతరం స్వామి వారి నిజరూప దర్శనాన్ని ఆలయ అధికా రులు భక్తులకు కల్పిస్తున్నారు. స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు ఆనందంతో పరవశించిపోయారు. శనివారం స్వామివారి నిజరూప దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఒక్కరోజే సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. దర్శన టికెట్ల ద్వారా రూ.7.40 లక్షల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో అంజన రెడ్డి, మల్యాల ఎస్సై సందీప్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు చేపట్టి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి..

కాకినాడ నగర అభివృద్ధికి బాటలు వేయండి

ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





కాకినాడ, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నగరంలోని పలు డివిజన్లలో కూటమి అభ్యర్థులతో కలిసి పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. నగర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా మేయర్ అభ్యర్థి ఆకుల భవానితో పాటు 13వ డివిజన్ అభ్యర్థి మూగు చిన్ని, 14వ డివిజన్ అభ్యర్థి తుమ్మల సునీత, 12వ డివిజన్ అభ్యర్థి ఎరుపిల్లి నూకమ్మ, 15వ డివిజన్ అభ్యర్థి కసింకోట జ్యోతి, 16వ డివిజన్ అభ్యర్థి ఓమ్మి బాలాజీ, 17వ డివిజన్ అభ్యర్థి తుమ్మల రమేష్, 36వ డివిజన్ అభ్యర్థి అమన్ జైన్, 48వ డివిజన్ అభ్యర్థి నల్లూరి శ్రీనివాసరావు, 49వ డివిజన్ అభ్యర్థి మల్లాడి వీరవేణి, 50వ డివిజన్ అభ్యర్థి యేలేటి సోనీ ఫ్లోరిన్సీతో కలిసి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించిన నిధుల వివరాలను ప్రజలకు వివరించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతోందని తెలిపారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నగర అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధికి పట్టం కట్టాలని, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కాకినాడ ప్రగతి ప్రయాణానికి ప్రజలు తమ మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు, కూటమి కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రూ.5 లక్షల బీమా భరోసా.. అర్హులారా సిద్ధంకండి!

నేటి నుంచి గ్రేటర్ వరంగల్‌లో 66 డివిజన్లలో ప్రత్యేక నమోదు కేంద్రాలు
ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నమోదు..
అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ టి. వెంకన్న

వరంగల్, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా కల్పించేందుకు గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా నవంబర్ 23 నుంచి గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న వెల్లడించారు.

18 నుంచి 59 ఏళ్ల వారికి అర్హత

ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే రూ.5 లక్షల బీమా రక్షణ వర్తిస్తుందని స్పష్టం చేశారు. అర్హులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను తీసుకుని సంబంధిత డివిజన్ నమోదు కేంద్రానికి వెళ్లాలని సూచించారు.నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, వార్డు అధికారులు, క్లస్టర్ స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన కుటుంబాలెవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

డివిజన్ల వారీగా నమోదు కేంద్రాల వివరాలు:

1. డివిజన్ 1 -- మహిళా కమ్యూనిటీ హాల్, ముచ్చర్ల.
2. డివిజన్ 2 -- గ్రామ పంచాయతీ కార్యాలయం, గుండ్ల సింగారం.
3. డివిజన్ 3 -- పద్మావతి వార్డు కార్యాలయం.
4. డివిజన్ 4 -- కమ్యూనిటీ హాల్, యాదవనగర్.
5. డివిజన్ 5 -- కొత్తూరు జెండా కమ్యూనిటీ హాల్.
6. డివిజన్ 6 -- సిటిజన్ ఫంక్షన్ హాల్, బొక్కలగడ్డ.
7. డివిజన్ 7 -- మచిలీబజార్ కమ్యూనిటీ హాల్.
8. డివిజన్ 8 -- కుమార్‌పల్లి వాటర్ ట్యాంక్.
9. డివిజన్ 9 -- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, సుధానగర్.
10. డివిజన్ 10 -- హనుమాన్ టెంపుల్, బస్టాండ్ రోడ్.
11. డివిజన్ 11 -- ఇండోర్ స్టేడియం, మ్యూజికల్ గార్డెన్ సమీపంలో.
12. డివిజన్ 12 -- సీఆర్‌సీ కమ్యూనిటీ హాల్, సీకేఎం కళాశాల సమీపంలో, దేశాయిపేట.
13. డివిజన్ 13 -- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఎల్‌బీనగర్.
14. డివిజన్ 14 -- బాలాజీనగర్ వాటర్ ట్యాంక్.
15. డివిజన్ 15 -- గ్రామ పంచాయతీ కార్యాలయం, గొర్రెకుంట.
16. డివిజన్ 16 -- మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్, ధరంరామ్.
17. డివిజన్ 17 -- రైతు వేదిక, బొల్లికుంట.
18. డివిజన్ 18 -- వార్డు కార్యాలయం, బస్తీ దవాఖాన, క్రిస్టియన్ కాలనీ.
19. డివిజన్ 19 -- శ్రీ స్వశక్తి భవన్, న్యూ శాయంపేట కాలనీ.
20. డివిజన్ 20 -- బి.ఎన్.రావు కమ్యూనిటీ హాల్, తిలక్ రోడ్, కాశిబుగ్గ.
21. డివిజన్ 21 -- లోతుకుంట కమ్యూనిటీ హాల్, ఎల్‌బీనగర్.
22. డివిజన్ 22 -- పోచమ్మదాన్ మున్సిపల్ వార్డు కార్యాలయం.
23. డివిజన్ 23 -- పద్మాక్షి పరపతి సంఘం, కొత్వాడ.
24. డివిజన్ 24 -- కాశిముద్దుల కమ్యూనిటీ హాల్, పాపయ్యపేట చమన్.
25. డివిజన్ 25 -- ఎల్లమ్మ ఆలయం, ఎల్లమ్మ బజార్.
26. డివిజన్ 26 -- చార్బౌలి వాటర్ ట్యాంక్, చార్బౌలి.
27. డివిజన్ 27 -- బాబూజీ కమ్యూనిటీ హాల్, స్టేషన్ రోడ్.
28. డివిజన్ 28 -- గురేశ్వర ఆలయం, బట్టల బజార్.
29. డివిజన్ 29 -- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రామన్నపేట.
30. డివిజన్ 30 -- కాళోజీ కళాక్షేత్రం వెనుక వాటర్ ట్యాంక్.
31. డివిజన్ 31 -- శాయంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం.
32. డివిజన్ 32 -- మహిళా కమిటీ హాల్, ఎస్.ఆర్.తోట.
33. డివిజన్ 33 -- వాటర్ ట్యాంక్, పెరుకవాడ.
34. డివిజన్ 34 -- ఎంఆర్ఓ కార్యాలయం, ఖిలా వరంగల్, శివనగర్.
35. డివిజన్ 35 -- సీపీఎం కమ్యూనిటీ హాల్, ఏసీ రెడ్డినగర్.
36. డివిజన్ 36 -- కమ్యూనిటీ హాల్, చింతల్.
37. డివిజన్ 37 -- ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్, ఈస్ట్ ఫోర్ట్.
38. డివిజన్ 38 -- కాకతీయ మిత్ర మండలి, వెస్ట్ ఫోర్ట్.
39. డివిజన్ 39 -- మున్నూరుకాపు పరపతి సంఘం, జంబన్న జంక్షన్.
40. డివిజన్ 40 -- సీఆర్‌సీ భవన్, ఉర్సు.
41. డివిజన్ 41 -- కమ్యూనిటీ హాల్, ఎస్సీ కాలనీ, శంభునిపేట.
42. డివిజన్ 42 -- మహిళా స్వశక్తి భవన్, రంగశాయిపేట.
43. డివిజన్ 43 -- మండల ప్రాథమిక పాఠశాల, మామునూరు.
44. డివిజన్ 44 -- బట్టుపల్లి, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు.
45. డివిజన్ 45 -- కడిపికొండ గ్రామ పంచాయతీ కార్యాలయం.
46. డివిజన్ 46 -- రాంపూర్, మడికొండ గ్రామ పంచాయతీ కార్యాలయాలు.
47. డివిజన్ 47 -- ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్.
48. డివిజన్ 48 -- బస్తీ దవాఖాన దర్గా, కాజీపేట.
49. డివిజన్ 49 -- రామాలయం, రెవెన్యూ కాలనీ.
50. డివిజన్ 50 -- కమ్యూనిటీ హాల్, జుల్వాడ.
51. డివిజన్ 51 -- నక్కలగుట్ట కార్యాలయం.
52. డివిజన్ 52 -- నాల్గవ తరగతి ఉద్యోగుల కమ్యూనిటీ హాల్.
53. డివిజన్ 53 -- బెతేల్ చర్చి, నయీంనగర్.
54. డివిజన్ 54 -- నయీంనగర్ వార్డు కార్యాలయం.
55. డివిజన్ 55 -- గ్రామ పంచాయతీ కార్యాలయం, భీమారం.
56. డివిజన్ 56 -- కమ్యూనిటీ హాల్, జవహర్ కాలనీ.
57. డివిజన్ 57 -- పోచమ్మ ఆలయం పక్కన కమ్యూనిటీ హాల్, గోకుల్‌నగర్.
58. డివిజన్ 58 -- టీఎన్జీవోస్ కమ్యూనిటీ హాల్, ఎన్జీవోస్ కాలనీ.
59. డివిజన్ 59 -- కమ్యూనిటీ హాల్, కనకదుర్గ కాలనీ.
60. డివిజన్ 60 -- కమ్యూనిటీ హాల్, టీచర్స్ కాలనీ.
61. డివిజన్ 61 -- సిద్ధార్థనగర్ కమ్యూనిటీ హాల్.
62. డివిజన్ 62 -- కమ్యూనిటీ హాల్, సోమిడి జంక్షన్.
63. డివిజన్ 63 -- విష్ణుపురి వాటర్ ట్యాంక్, కాజీపేట.
64. డివిజన్ 64 -- మడికొండ, టేకులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాలు.
65. డివిజన్ 65 -- చింతగట్టు, ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలు.
66. డివిజన్ 66 -- పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, హసన్‌పర్తి.



కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్‌లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

తొలి ప్రసంగంలోనే తడబాటు.. గౌరు మాటల్లో తొందరపాటు!

కేసీఆర్‌కు పాదాభివం(న)దనాలతో మొదలైన ప్రసంగం..
'నేను గౌరు తిరుపతి రెడ్డిని' అంటూ ప్రమాణ స్వీకార శైలిలో తొలి పలుకులు!
స్క్రిప్ట్ సిద్ధం.. మాటల్లో మాత్రం తడబాటు
ప్రసంగం మధ్యలో ధర్మారెడ్డి అసహనం..
స్క్రిప్ట్‌ను పరిశీలించిన నవత వెంకన్న!





హన్మకొండ, 22 నవంబర్ (జై భీమ్ న్యూస్)

రాజకీయ వేదికపై మాట్లాడటం ఒక ఎత్తయితే.. ఆ వేదికపై తనదైన ముద్ర వేయడం మరో ఎత్తు. అందుకు మాటల్లో స్పష్టత, సందర్భోచిత వ్యాఖ్యలు, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. అయితే గౌరు తిరుపతి రెడ్డి తొలి ప్రసంగం మాత్రం ఆసక్తికర పరిణామాలకు వేదికైంది. ప్రసంగం ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆయన మాటతీరు, తడబాటు, తొందరపాటు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.కేసీఆర్‌కు పాదాభి వం(న)దనాలు అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన గౌరు తిరుపతి రెడ్డి.. ఆ వెంటనే "నేను గౌరు తిరుపతి రెడ్డిని..." అంటూ శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తరహాలో తనను తాను పరిచయం చేసుకోవడం అక్కడి వారిని ఆకట్టుకుంది. సాధారణ ప్రసంగానికి భిన్నంగా ప్రమాణ స్వీకార శైలిలో తొలి పలుకులు పలకడం ఆసక్తిని రేకెత్తించింది. అయితే ప్రారంభంలో కనిపించిన ఉత్సాహం ప్రసంగం కొనసాగుతున్న కొద్దీ అదే స్థాయిలో కొనసాగలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

స్క్రిప్ట్ సిద్ధం చేసినా.. మాటల్లో ఎందుకీ తడబాటు?

ఏ ప్రసంగమైనా ముందస్తు కసరత్తు, విషయ పరిజ్ఞానం, సాధన ఉంటేనే వేదికపై ప్రభావవంతంగా ఉంటుంది. గౌరు ప్రసంగానికి సంబంధించిన స్క్రిప్ట్‌ను నవత వెంకన్న పరిశీలించినట్లు సమాచారం. ప్రసంగం కోసం ముందుగానే పక్కా ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, మైక్ ముందు మాట్లాడే సమయంలో మాత్రం మాటల్లో తొందరపాటు కనిపించిందనే చర్చ సాగుతోంది. సిద్ధం చేసుకున్న స్క్రిప్ట్‌కు అనుగుణంగా ప్రసంగాన్ని కొనసాగించడంలో కొంత ఇబ్బంది ఎదురైనట్లు కనిపించింది.

ధర్మారెడ్డి అసహనం.. వేదికపై ఏం జరిగింది?

ప్రసంగం మధ్యలో ధర్మారెడ్డి అసహనం వ్యక్తం చేసిన తీరు కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు కారణమైంది. గౌరు ప్రసంగం సాగుతున్న సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం అక్కడి వాతావరణంపై ఆసక్తిని పెంచింది. ఒకవైపు ప్రసంగాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి.. మరోవైపు వేదికపై కనిపించిన అసహనం.. వెరసి ప్రసంగం ఆశించిన స్థాయిలో సాగలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

తొలి ప్రసంగమే.. రాజకీయ అనుభవానికి పరీక్ష!

రాజకీయాల్లో పదవులు, హోదాలు ఎంత ముఖ్యమో.. ప్రజల ముందు మాట్లాడే విధానం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా కీలక సందర్భాల్లో నాయకులు పలికే ప్రతి మాటకు ప్రాధాన్యత ఉంటుంది. ప్రసంగం కోసం స్క్రిప్ట్ సిద్ధం చేయడం మాత్రమే సరిపోదు.. దానిని ఆత్మవిశ్వాసంతో, స్పష్టతతో ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం కూడా అవసరం. గౌరు తిరుపతి రెడ్డి తొలి ప్రసంగం ఈ అంశాన్ని మరోసారి గుర్తుచేసింది. తొలి ప్రయత్నంలో ఎదురైన తడబాటును అధిగమించి, రాబోయే రోజుల్లో ప్రసంగ పటిమను మెరుగుపరుచుకుంటారా? అన్నది ఆసక్తికరంగా మారింది.రాజకీయాల్లో తొలి అడుగు వేసినప్పుడు ఉత్సాహం సహజం. కానీ ఆ ఉత్సాహానికి అనుభవం, సంయమనం, స్పష్టమైన మాటతీరు తోడైతేనే ప్రసంగం ప్రజలపై ముద్ర వేస్తుంది. గౌరు తొలి పలుకులు మాత్రం రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేపాయి.

ప్రజావాణికి సిద్ధమైన వరంగల్ కలెక్టరేట్!

ఉదయం 10 గంటల నుంచి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి..
దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్, నవంబర్ 22 (జై భీమ్ న్యూస్)



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈరోజు (సోమవారము) ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించనున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండల స్థాయిలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత పత్రాలతో కలెక్టరేట్‌కు హాజరై వినతులు సమర్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

గ్రూప్ అడ్మిన్‌లలో గందరగోళం

పోలీస్ స్టేషన్ల గ్రూప్ అడ్మిన్ లను శాసిస్తున్న కొంతమంది జర్నలిస్టులు

ప్రజా సమాచారాన్ని పక్కదారి పట్టిస్తూ ఆదిపత్యం చెలాయిస్తున్నారు

స్టేషన్ అధికారులు అడ్మిన్లుగా ఉండాల్సిన గ్రూపులలో జర్నలిస్టుల ఆదిపత్యమైంది

మా నలుగురమే ప్రధానమైతే ఆ నలుగురు తోనే సమాచారం చేరవేయబడుతుందా

పైరవీలకు కేరాఫ్ అడ్రసులుగా మారుతున్న కొన్ని పోలీస్టేషన్లో వాట్సప్ గ్రూపులు

ప్రజా సమాచారం నిజాయితీగా ప్రజల్లోకి చేరాలి

ఆయా స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ సమాన సమాచారం అందించాలి

బాధ్యత బాధ్యత మరుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

పెత్తనం చేస్తున్న జర్నలిస్టుల అహంకారం అణిచివేయబడాలి

వరంగల్, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

ప్రజలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని పారదర్శకంగా, నిజాయితీగా చేరవేయాల్సిన పోలీస్ వ్యవస్థలోని కొన్ని పోలీస్ స్టేషన్ వాట్సాప్ గ్రూపులు వివాదాలకు కేంద్రంగా మారుతున్నాయనే ఆరోపణలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కలకలం రేపుతున్నాయి. పోలీస్ స్టేషన్ అధికారులు అడ్మిన్లుగా ఉండాల్సిన గ్రూపుల్లో కొంతమంది జర్నలిస్టుల ఆధిపత్యం కొనసాగుతుండడం, తమకు అనుకూలమైన వారికే సమాచారం అందిస్తూ మిగతా వర్కింగ్ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకునే కేసులు, ప్రమాదాలు, అరెస్టులు, ప్రజా సమస్యలు తదితర సమాచారాన్ని అధికారిక ప్రకటనల రూపంలో అన్ని మీడియా సంస్థలకు సమానంగా చేరవేయాల్సిన బాధ్యత పోలీస్ అధికారులపై ఉంటుంది. ఇందుకోసం ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు ప్రజా సమాచారాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికలుగా ఉండాలి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈ గ్రూపులు కొందరి వ్యక్తిగత ఆధిపత్యానికి, పైరవీలకు కేరాఫ్ అడ్రస్‌లుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని పోలీస్ స్టేషన్ వాట్సాప్ గ్రూపుల్లో ఎంపిక చేసిన నాలుగు పత్రికలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, ఆయా ప్రతినిధులకు అడ్మిన్ బాధ్యతలు అప్పగించడం ద్వారా ఇతర వర్కింగ్ జర్నలిస్టులకు సమాచారం అందకుండా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్ పరిధిలో నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాచారం చేరవేయకుండా, తమకు అనుకూలంగా ఉన్నవారికే వార్తలను అందించడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. “మా నలుగురే ప్రధానమైతే.. ఆ నలుగురితోనే ప్రజలకు సమాచారం చేరుతుందా?” అనే ప్రశ్న ప్రస్తుతం జర్నలిస్టు వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. కొన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో అక్రమ వ్యాపారాలు, ఇసుక దందాలు, బెల్ట్ షాపులు, బ్రాందీ షాపుల వ్యవహారాలు తదితర అంశాలపై వార్తలు వెలువడకుండా కొందరు వ్యక్తులు అధికారులతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహరించే జర్నలిస్టులకు మాత్రమే సమాచారం అందిస్తూ, ఇతరులు ప్రశ్నించే అవకాశం లేకుండా చేయడం ద్వారా పోలీస్ స్టేషన్ వ్యవహారాలను రహస్యంగా ఉంచుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పోలీస్ అధికారులు కొందరు జర్నలిస్టులతో మాత్రమే సంబంధాలు కొనసాగిస్తూ, మిగతా మీడియా ప్రతినిధులను నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైన విధానం కాదని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకునే సంఘటనలు, కేసుల వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. అయితే సమాచారాన్ని రహస్యంగా ఉంచుతూ తమకు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే చేరవేయడం వల్ల ప్రజలకు నిజమైన సమాచారం అందకుండా పోతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజాయితీగా పనిచేసే పోలీస్ అధికారులు కేసుల వివరాలను అధికారిక ప్రకటనల రూపంలో అందరికీ పంపిస్తూ, అవసరమైతే పోలీస్ స్టేషన్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా కూడా ప్రజలకు సమాచారం అందిస్తున్నారు. అలాంటి అధికారులు ప్రజలతో పాటు జర్నలిస్టుల నుంచి కూడా గౌరవాన్ని పొందుతున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సమానంగా సమాచారం అందించాల్సిన బాధ్యత స్టేషన్ అధికారులదే. వాట్సాప్ గ్రూపుల్లో అడ్మిన్ బాధ్యతలు అధికారుల వద్ద ఉండాలి. సమాచార పంపిణీ విషయంలో వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు తావివ్వకుండా పారదర్శకమైన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. పోలీస్ స్టేషన్‌లలో సీసీ కెమెరాలు, వాయిస్ రికార్డింగ్ వ్యవస్థలు ఉన్న నేపథ్యంలో స్టేషన్‌లో జరిగే విధులు, కేసుల వివరాలపై అధికారిక ప్రకటనలను సాధ్యమైనంత మేరకు అన్ని మీడియా సంస్థలకు సమానంగా అందించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని కొందరి వ్యక్తిగత ఆధిపత్యానికి పరిమితం చేయడం తగదని జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారిక సమాచారం అందరికీ ఒకే సమయంలో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమాచారాన్ని రహస్యంగా ఉంచుతూ తమకు అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే చేరవేయడం వల్ల ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. పోలీస్ స్టేషన్ వాట్సాప్ గ్రూపులను ప్రజా సమాచార వేదికలుగా నిర్వహిస్తూ, అడ్మిన్ల వ్యవహారంపై ఉన్న ఆరోపణలను పరిశీలించి, బాధ్యత మరచిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇకనైనా పోలీస్ అధికారులు తమ బాధ్యతలను గుర్తించి, ప్రజా సమాచారాన్ని పారదర్శకంగా అందిస్తూ, అన్ని మీడియా సంస్థలకు సమాన అవకాశాలు కల్పిస్తారా? లేక కొందరి ఆధిపత్యానికి పోలీస్ స్టేషన్ గ్రూపులు వేదికలుగానే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.



సహజ ప్రసవంతో తల్లీబిడ్డల ఆరోగ్యానికి రక్షణ

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





హన్మకొండ, నవంబర్ 22(జై భీమ్ న్యూస్)

సహజ ప్రసవాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం హనుమకొండలో ‘నేషనల్వీడ్ వాక్ ఫర్ నేచురల్ బర్తింగ్’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సొసైటీ ఆఫ్ మిడ్‌వైవ్స్ ఇండియా (ఎస్ఓఎంఐ), ప్రభుత్వ నర్సింగ్ కళాశాల హనుమకొండ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన వాక్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 700 మంది నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహజ ప్రసవం, సురక్షిత మాతృత్వం, మిడ్‌వైఫరీ సేవల ప్రాధాన్యతను తెలియజేస్తూ నినాదాలు, ప్లకార్డులతో వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సహజ ప్రసవాన్ని ప్రోత్సహించడం, అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రతి గర్భిణీకి నాణ్యమైన మిడ్‌వైఫరీ సంరక్షణ అందించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గర్భిణీ స్త్రీలు, వారి కుటుంబాల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన సహజ ప్రసవం పట్ల నమ్మకాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. వాక్ సందర్భంగా విద్యార్థులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సహజ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ, సురక్షిత మాతృత్వం గురించి వివరించారు. కాకతీయ మెడికల్ కళాశాల (కేఎంసీ) ఆర్చ్ వద్ద ప్రారంభమైన వాక్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (జీఎంహెచ్), హనుమకొండ వరకు కొనసాగింది. సహజ ప్రసవాన్ని ప్రోత్సహించడం, ప్రతి తల్లికి కరుణతో కూడిన మిడ్‌వైఫరీ సంరక్షణ అందించడం, అందరికీ సురక్షిత మాతృత్వం కల్పించేందుకు కృషి చేయాలనే ప్రతిజ్ఞతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వాక్ కో-ఆర్డినేటర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. సువర్చల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎ. అప్పయ్య, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, మేధా నర్సింగ్ కళాశాల, బాలాజీ నర్సింగ్ కళాశాల, ప్రశాంతి నర్సింగ్ కళాశాల, జయ నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ స్కూల్ ఆఫ్ నర్సింగ్, వాగ్దేవి డిగ్రీ కళాశాల, కాకతీయ డిగ్రీ కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తండ్రి కూలీ.. టైలరింగ్ చేసే తల్లి.. కూతురికి అమెజాన్‌లో రూ.46 లక్షల జాబ్!

ఆంధ్రప్రదేశ్ గుంటూరు నవంబర్ 22(జై భీమ్ న్యూస్)

కూలీ పనులు చేసే తండ్రి, టైలరింగ్‌తో కుటుంబాన్ని నడిపించే తల్లి.. ఎన్నో కష్టాలు పడి కూతురిని చదివించారు. వారి కష్టానికి తగిన ఫలితంగా గుంటూరుకు చెందిన వరలక్ష్మీ అమెజాన్‌లో ఉద్యోగం సాధించింది. వీవీఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదివిన ఆమెకు ఏడాదికి రూ.46 లక్షల ప్యాకేజీ లభించింది. మరో విద్యార్థిని కుసుమ కూడా ఇదే ప్యాకేజీతో అమెజాన్‌కు ఎంపికైంది. గుంటూరుకు చెందిన రాంబాబు, లక్ష్మీ సుజాత దంపతులకు ఇద్దరు పిల్లలు. ఆర్థికంగా పెద్దగా స్థోమత లేకపోయినా, పిల్లలకు మంచి చదువు చెప్పించాలన్న విషయంలో మాత్రం వెనక్కి తగ్గలేదు. తండ్రి కూలీ పనులు చేస్తూ, తల్లి టైలరింగ్ చేస్తూ వచ్చిన సంపాదనలోనే పిల్లల చదువులకు ప్రాధాన్యం ఇచ్చారు. కూతురు వరలక్ష్మిని గుంటూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో చేర్పించారు. తల్లిదండ్రులు తన కోసం పడుతున్న కష్టాన్ని వరలక్ష్మీ అర్థం చేసుకుంది. చదువుపై దృష్టి పెట్టింది. క్లాస్‌లో మంచి మార్కులు సాధిస్తూ ముందుకు సాగింది. ఈ క్రమంలో కాలేజీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ప్రారంభమయ్యాయి. వరలక్ష్మీ కూడా ఇంటర్వ్యూలకు హాజరైంది. పెద్ద కంపెనీలో ఉద్యోగం వస్తుందని, ఇంత భారీ ప్యాకేజీ వస్తుందని మొదట్లో ఆమె కూడా ఊహించలేదు. కానీ అమెజాన్ నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో తన ప్రతిభను నిరూపించుకుంది. అమెజాన్‌లో డేటా ఇంజినీర్ ఇంటర్న్‌గా ఎంపికైంది. దీంతో పాటు ఏడాదికి రూ.46 లక్షల ప్యాకేజీ ప్రకటించింది. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయికి ఇంత పెద్ద అవకాశం రావడంతో కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఇన్నాళ్లూ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడిన తల్లిదండ్రులకు ఇది మర్చిపోలేని క్షణంగా మారింది. తన విజయంపై వరలక్ష్మీ కూడా సంతోషం వ్యక్తం చేసింది. ఇంటర్వ్యూలకు వెళ్లినప్పుడు పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగం వస్తుందని అనుకోలేదని చెప్పింది. తన అన్న చంద్రశేఖర్ పవన్ కుమార్ ఇచ్చిన ప్రోత్సాహం, కాలేజీ అధ్యాపకుల మార్గదర్శకత్వం తనకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపింది. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో వచ్చిన ప్రతి అవకాశాన్నీ సీరియస్‌గా తీసుకుని, తనకు చేతనైనంత బాగా సమాధానాలు చెప్పానని వివరించింది. అలా ప్రయత్నిస్తుండగానే అమెజాన్‌లో అవకాశం రావడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పింది. తాను ఏ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానన్నది ముఖ్యం కాదని, ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా మనల్ని మనం సిద్ధం చేసుకుంటూ, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని వరలక్ష్మీ అభిప్రాయపడింది. అమెజాన్‌లో ఉద్యోగం సాధించిన వరలక్ష్మీని ఆమె తోటి విద్యార్థులతో పాటు వీవీఐటీ ఛైర్మన్ విద్యాసాగర్ అభినందించారు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అదే కాలేజీకి చెందిన కుసుమ అనే విద్యార్థిని కూడా అమెజాన్‌లో ఏడాదికి రూ.46 లక్షల ప్యాకేజీతో ఎంపికైంది. దీంతో ఇద్దరు విద్యార్థినుల విజయంపై కాలేజీ అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. నిజానికి వరలక్ష్మీకి వచ్చిన ఈ ఉద్యోగం కేవలం రూ.46 లక్షల ప్యాకేజీ మాత్రమే కాదు. ఆమె తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ, కుట్టుమిషన్‌పై బట్టలు కుడుతూ కన్న కలలకు దక్కిన ప్రతిఫలం. తాము ఎండలో చెమటోడ్చి సంపాదించిన ప్రతి రూపాయిని పిల్లల చదువుల కోసం ఖర్చు చేసిన ఆ తల్లిదండ్రులకు, ఇప్పుడు తమ కూతురు సాధించిన విజయం ఎంతో గర్వకారణం. కష్టం చేసే చేతులు చిన్నవి కావు.. కలలు కనడానికి పెద్ద బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదు. వాటిని నిజం చేసుకోవాలనే పట్టుదల ఉంటే చాలని వరలక్ష్మీ ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది



రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్.. సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరిక



కాకినాడ, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కాకినాడ జిల్లా పోలీసులు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, సత్ప్రవర్తనతో మెలగాలని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు తమ ప్రవర్తనను మార్చుకుని సమాజంలో బాధ్యతాయుతంగా మెలగాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని పోలీసులు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అల్లర్లు, గొడవలు లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ టూ టౌన్ సీఐ ఎం. అప్పలనాయుడు, వన్ టౌన్ సీఐ ఎం. నాగ దుర్గారావు, పెదపూడి ఎస్ఐ బుజ్జిబాబు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హన్మకొండ, 22 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావును హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీజీఎన్‌పీడీసీఎల్ గెస్ట్ హౌస్ వద్ద ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావును కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కలిసి పుష్పగుచ్ఛానికి బదులుగా మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మర్యాదపూర్వకంగా మాట్లాడారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో జరిగింది.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM